ఆరోగ్య కేంద్రాల సేవలను విస్తృతం చేయాలి

డీఎంహెచ్‌వో సాంబశివరావు

చెన్నారం ఆరోగ్యకేంద్రంలో రిజిస్టర్లను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో సాంబశివరావు

వర్ధన్నపేట, మే 3: గ్రామాల్లోని ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల సేవలను మరింత విస్తృతం చేయాలని డీఎంహెచ్‌వో సాంబశివరావు సూచించారు. మండలంలోని చెన్నారం ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. రిజిస్టర్లు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. గ్రామాల్లోని గర్భిణులను ప్రతినెలా కలిసి వారికి ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. అంతేకాకుండా గర్భిణులను ప్రభుత్వ దవాఖానలకు పంపి ప్రసూతి చేయించడంలో కూడా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అలాగే, ఆరోగ్య కేంద్రాల్లో చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సంక్రమిత, అసంక్రమిత వ్యాధులకు కేంద్రాల్లో పరీక్షలు చేసి తగిన చికిత్స అందించాలని ఆదేశించారు. సిబ్బంది పాలియాటీవ్ కేర్, క్యాన్సర్ సర్వేల్లో విధిగా పాల్గొన్నాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బంది సమయపాలన పాటిస్తూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.

వ్యాక్సినేషన్ క్యాంపు సందర్శన

పర్వతగిరి: మండలంలోని వడ్లకొండలో ఔట్ రీచ్ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో సాంబశివరావు సందర్శించారు. వ్యాక్సిన్ తీసుకున్న పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. కార్యక్రమంలో పర్వతగిరి వైద్యాధికారి ఉదయ్‌రాజు, కంప్యూటర్ ఎల్‌డీ నాగరాజు, డాక్టర్ రమ పాల్గొన్నారు.

దైవ దర్శనానికి వెళ్లొచ్చేసరికి ఇంట్లో చోరీ

21.65 తులాల బంగారం, 2,900 గ్రాముల వెండి అపహరణ

వివరాలు సేకరిస్తున్న పోలీసులు

ఖానాపురం, మే 1: తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటన శుక్రవారం రాత్రి మండలకేంద్రంలో జరిగింది. ఎస్సై రఘుపతి కథనం ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన గండ్రాతి శ్రీనివాస్ ఈ నెల 28న కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతికి వెళ్లాడు. దర్శనం అనంతరం శనివారం ఉదయం ఇంటికి చేరుకున్నాడు. ఈ క్రమంలో తాళం పగులగొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా మూడు బీరువాలు సైతం తెరిచి ఉన్నాయి. అందులో ఉన్న రూ. 20 లక్షల విలువైన 21.65 తులాల బంగారు, 2,900 గ్రాములు వెండి ఆభరణాలు అపహరణకు గురయాయి. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. నర్సంపేట రూరల్ సీఐ సాయి రమణ, ఎస్సై రఘుపతి సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వేసవిలో ఊళ్ల ప్రయాణాలు చేసే వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, తద్వారా పెట్రోలింగ్ నిర్వహిస్తారని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-337056

ఉచిత కంప్యూటర్ శిక్షణ

★ఉచిత కంప్యూటర్ శిక్షణ (Tally, PGDCA) విద్యార్థి కంప్యూటర్స్, డాల్ఫిన్ హోటల్ గల్లీ, వరంగల్ చౌరస్తా, వరంగల్. T&C Apply.
NTW-6585

PLOT FOR SALE

★యాదాద్రికి సమీపంలో RRRకి దగ్గరలో మోత్కూర్ రోడ్ చీమలకొండూరు గ్రామంలో ఫార్మ్‌ల్యాండ్‌లో ప్లాట్స్ అమ్మబడును. Sq.yd.: 3,999/- మాత్రమే. వివరాలకు: 7989747927.
NT-330890

FINANCIAL SERVICES

★Sharing-Properties available for Private Finance and Bank Loans around Hyderabad. Visit at KPHB Office. Ph: 7032631468.
NT-336491-All

WANTED

jobs Apply Now!

★Hema Hyundai needs for Workshop Ac Junior Tech - 1 & Junior Tech - 1 ITI must, Alignment Tech - ITI or min 1 Yr Exp. Washing Helper - 1, No Exp, Night Security - 1 No Exp. Walk in Interview with resume on 05th & 06th May 2025 between 11am to 6pm. Cont: Hema Hyundai Service Shed No B-5, Industrial estate, Mulugu Road, Wgl. Cell : 97030 4868.
NTW-000

★Hema Motors needs Sales Executive : Any Degree 2 wheeler must, Cashier: Good Knowledge in Ms-Office and Tally. Walk in Interview with resume on 05th & 06th May 2025 between 11 am to 6.pm. Cont: Hema Motors Pvt Ltd, Opp: Govt ITI, Mulugu Road, Wgl, Cell: 8008204442, 9154921941.
NTW-000

★Urgent requirement for ICICI, HDFC, AXIS INDUSIND BANK'S LOANS. DSA EXP. & FRESHER FEMALE TELE-CALLERS SAL.+INC.etc... JOB LOCATION: HNK CONT: +91 9182172367.
NTW-000

★మహబూబాబాద్‌లోని హేమ హుందాయ్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (2 వీలర్ కలిగి ఉండాలి) ఏదైనా డిగ్రీ. పూర్తి వివరాలకు బయోడేటాతో 5th & 6th May 2025 నాడు ఉ|| 11 గం.ల నుండి సా|| 4 గం.ల వరకు సంప్ర: హేమ హుందాయ్. సోనాలిక ట్రాక్టర్ షోరూం ఎదురుగా, ఇల్లెందు బైపాస్ రోడ్డు, మహబూబాబాద్. సెల్ : 8008204443.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఎర్లీ బర్డ్ స్కీంను వినియోగించుకోవాలి

- ఆస్తి పన్ను చెల్లించిన వారు 5 శాతం రాయితీ పొందొచ్చు
- అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- అధికారులతో సమీక్షలో మేయర్ సుధారాణి

ఎర్లీ బర్డ్ స్కీం, ఎల్ఆర్ఎస్ ప్రొసీడింగ్‌ల జారీపై సమీక్షిస్తున్న మేయర్ సుధారాణి

వరంగల్, మే 3: ఎర్లీ బర్డ్ స్కీంను ఆస్తి పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోవాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం మేయర్ కాన్ఫరెన్స్ హాల్‌లో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి ఆమె ఆస్తి పన్ను వసూలు ముందస్తు చెల్లింపులు, ఎల్ఆర్ఎస్ పురోగతి, ఎండల తీవ్రతపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మాటాడుతూ.. ఎర్లీ బర్డ్ స్కీంలో ఆస్తి పన్నుల చెల్లించిన వారు 5 శాతం రాయితీ పొందొచ్చని అన్నారు. ఈ స్కీంలో రూ. 25 కోట్లు వసూలయ్యాయని, 7వ తేదీ వరకు స్కీంను పొడిగించారన్నారు. ఎల్ఆర్ఎస్ ఫీజులో రాయితీ అవకాశం ముగిసిన నేపథ్యంలో ప్రొసీడింగ్‌ల జారీపై దృష్టి సారించాలన్నారు. ఎండ తీవ్రత పెరుగుతుండడం, వడగాల్పులు వీస్తున్న తరుణంలో బల్దియా చర్యలు చేపట్టాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి రెడ్ మార్క్ స్టిక్కర్లు అంటించాలని సూచించారు. వర్షకాలానికి ముందే ఆయా గృహాలను తొలగించాలని ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, పన్నుల అధికారి రామకృష్ణ, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, రవీందర్, డీఎఫ్‌వో శంకరలింగం పాల్గొన్నారు.

నర్సంపేట: పట్టణంలో నర్సంపేట నుంచి ద్వారకపేటకు వెళ్లే ప్రధానరోడ్డులో ఇనుప చువ్వలు పైకితేలి ప్రమాదకరంగా మారాయి. చువ్వలు గుచ్చుకుంటుండడంతో టైర్లు పంక్చర్ అవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. వెంటనే రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

పోచమ్మమైదాన్, మే 3: నేతన్నల రుణాలు మాఫీ చేసి, సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తాటిపాములు వెంకట్రాములు ఒక ప్రకటనలో కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేయాలని పేర్కొన్నారు. అసలు, వడ్డీ కలిసి లక్ష రూపాయల వరకు మాత్రమే షరతులతో కూడిన రుణ మాఫీ చేయనున్నట్లు చేనేత శాఖ మార్గదర్శకాలు జారీ చేయడం నేతన్నలకు తీరని అన్యాయం చేయడమేనని పేర్కొన్నారు. ఆత్మహత్యల పాలవుతున్న చేనేత కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.

బీఐఎస్ శిక్షణకు సాంబరాజు చక్రపాణి

కాశీబుగ్గ, మే 3: న్యూఢిల్లీలో ఈ నెల 5, 6న వినియోగదారుల ప్రతినిధులకు కేంద్ర ప్రభుత్వంలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) ప్రత్యేక శిక్షణ నిర్వహించనుంది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నుంచి కాశీబుగ్గకు చెందిన వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి హాజరు కానున్నారు. వస్తుసేవల నాణ్యతలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలు, వినియోగదారుల హక్కుల పరిరక్షణ నిబంధనలు 2016, బంగారం, వెండి ఆభరణాలపై హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ విధానం కచ్చితంగా అమలు, పలు అంశాలపై రెండు రోజులు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు చక్రపాణి తెలిపారు.

ధాన్యాన్ని కల్లాల్లోనే ఆరబెట్టాలి

నల్లబెల్లి, మే 3: ధాన్యాన్ని కల్లాల్లోనే ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఏపీఎం సునీత రైతులకు సూచించారు. మండలంలోని శనిగరం, ముచ్చింపుల, రంగాపూర్, రేలకుంటలో శనివారం ఆమె కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు.

ప్రమాదవశాత్తు ధాన్యం దగ్ధం

రాయపర్తి, మే 3: ప్రమాదవశాత్తు నిప్పంటుకుని ధాన్యం దగ్ధమైన ఘటన శనివారం మండలంలోని కొత్తూరులో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు భీమని శ్రీనివాస్ వరి పంట కోసి నూర్పిళ్లు చేశాడు. పొలంలోనే ఆరబెట్టేందుకు రాసులుగా పోశాడు. సమీప పంట పొలాల్లోని రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో గాలి ఉధృతికి మంటలు వ్యాపించి శ్రీనివాస్ ధాన్యానికి అంటుంది. సకాలంలో స్పందించి మంటలను ఆర్పివేయడంతో స్వల్ప నష్టం జరిగినట్లు శ్రీనివాస్ తెలిపాడు.

నేడు మయూరి ఆర్ట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన

కరీమాబాద్, మే 3: మయూరి ఆర్ట్ క్రియేషన్స్ సంస్థను స్థాపించి 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సభ్యులు ఉర్సు కురుమవాడలోని శ్రీవేంకటేశ్వర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం నాటక ప్రదర్శన నిర్వహించనున్నారు. ప్రముఖ నాటక రచయిత శంకమంచి పార్థసారథి రచించిన 'పూజకు వేళాయెరా' హాస్య నాటికను ప్రదర్శించనున్నారు. ఆనాటి నుంచి నేటి వరకు ఉన్న కళాకారులు, కళాభిమానులను ఆహ్వానిస్తున్నారు. సంస్థ సభ్యులు నాటకాలు, నాటక రంగాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు

ఖానాపురం, మే 3: మండలంలోని బుధరావుపేట మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పెరక సునీత తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ ఇంగ్లిష్ మీడియంలో ఒక్కో గ్రూపులో 40 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 5 నుంచి 20వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 26న ఎంపిక జాబితా ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

పీఏసీఎస్‌లో డబ్బుల రికవరీకి డీసీవో ఆదేశాలు

పర్వతగిరి, మే 3: మండలంలోని చౌటపల్లి పీఏసీఎస్‌లో జరిగిన అవకతవకలపై విచారణ నిర్వహించిన అనంతరం ఈ నెల 15వ తేదీలోగా డబ్బులు రికవరీ చేయాలని డీసీవో నీరజ శనివారం ఆదేశాలు జారీ చేశారు. రూ. 8,44,866 రికవరీ చేయాలని నివేదికలో పేర్కొన్నారు. పీఏసీఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్‌తో సహా వైస్ చైర్మన్ మధుసూదన్‌రావు, డైరెక్టర్లు గోపాల్‌రావు, లక్ష్మి, శ్రీలత, శ్రీనివాసరావు, చాంప్లా, నిర్మల, భిక్షపతి, సుధీర్‌రావు, అశోక్, అమృతరావు, రంగయ్య, సొసైటీ సెక్రటరీ వెంకటయ్య బాధ్యులని వెల్లడించారు.

నగరంలో ముస్లింల ర్యాలీ

పోచమ్మమైదాన్, మే 3: కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ చట్టానికి వ్యతిరేకంగా మిల్లత్ రాబ్ త కమిటీ ఆధ్వర్యంలో వరంగల్‌లో శనివారం ర్యాలీ నిర్వహించారు.

శ్రమశక్తి అవార్డు గ్రహీతకు సన్మానం

గిర్మాజీపేట, మే 3: మేడే సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో రాష్ట్ర కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, లేబర్ కమిషనర్ దాన కిశోర్ చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు అందుకున్న బిల్లా శ్రీకాంత్‌ను శనివారం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తన ఇంటికి ఆహ్వానించి సన్మానించారు. కార్యక్రమంలో బస్వరాజు శ్రీమాన్, మాజీ కార్పొరేటర్ దామెర సర్వేశం, జన్ను రవి, తత్తరి లక్ష్మణ్, సీనియర్ నాయకులు గోరంటాల రాజు, చాగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రీకాంత్‌ను సత్కరిస్తున్న నాయకులు

అందని ద్రాక్షగా ఎల్ఆర్ఎస్ రాయితీ

- ముగిసిన రాయితీ గడువు
- ఫీజులు చెల్లించిన 30,500 మంది దరఖాస్తుదారులు
- కేవలం 3 వేల ప్రొసీడింగ్‌లు జారీ

వరంగల్, మే 3: ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ వేల మందికి అందని ద్రాక్షగా మిగిలింది. గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలో 1.03లక్షల మంది రూ.వెయ్యి చెల్లించి ప్లాట్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్నారు. శనివారంతో రాయితీ గడువు ముగిసింది. ఇప్పటికీ వేల దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి తోడు సాంకేతిక సమస్యలు తలనొప్పిగా మారాయి. అన్ని శాఖల వెరిఫికేషన్ పూర్తి చేసినప్పటికీ సైట్‌లో ఫైళ్లు కనిపించడం లేదు. ఇలా సుమారు 30 వేలకు పైగా దరఖాస్తుదారులు 25 శాతం రాయితీ అవకాశం కోల్పోయారు. గడువు ముగిసే సమయం వరకు గ్రేటర్ పరిధిలో 30, 500 మంది దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించారు. వాటి ద్వారా కార్పొరేషన్‌కురూ.128 కోట్ల ఆదాయం సమకూరింది. ఫీజులు చెల్లిస్తున్నప్పటికీ ఎప్పటికప్పుడు ప్రొసీడింగ్‌ల జారీలో జాప్యం జరుగుతోంది. ఇప్పటి వరకు కేవలం 3 వేల దరఖాస్తులకు మ్రాతమే ప్రొసీడింగ్‌లు జారీ అయ్యాయి. దీంతో దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు.

సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలి

గిర్మాజీపేట: సమ్మె నోటీసులు అందజేస్తున్న రామస్వామి

గిర్మాజీపేట/నర్సంపేట, మే 3: నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పిలుపునిచ్చారు. శనివారం నాయకులతో కలిసి ఆయన మండిబజార్‌లోని వివిధ షాపు యజమానులకు సమ్మె నోటీసులు అందించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రఘురాం, ఎండీ జాకీర్, ఎండీ మాష్ పాల్గొన్నారు. అలాగే, ఈ నెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు కోరారు. ఈ మేరకు నర్సంపేటలోని కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మాలోత్ సాగర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, భూక్యా సమ్మయ్య, ముక్కెర రామస్వామి, హన్మకొండ శ్రీధర్, మొగిలి, నర్సింహరాములు పాల్గొన్నారు.

రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

ఆయిల్‌పామ్ తోటలో యాజమాన్య పద్ధతులను రైతులకు వివరిస్తున్న అధికారి తిరుపతి

సంగెం/నెక్కొండ, మే 3: ఆయిల్‌పామ్ తోటలు సాగు చేసిన రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి సాధించాలని ఉద్యాన అధికారి తిరుపతి అన్నారు. వెంకటాపురంలో రైతు పోశాల చంద్రశేఖర్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పామ్ సాగుపై శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగు చేసిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ గెల ధర టన్నుకు రూ. 20 వేలు పలుకుతున్నట్లు తెలిపారు. త్వరలోనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో టి.అనిల్, ఆర్.రమేశ్, రైతులు భాస్కర్‌రెడ్డి, ఐలయ్య, వీరారెడ్డి, మాధవరెడ్డి, ఇంద్రయ్య పాల్గొన్నారు. అలాగే, నెక్కొండ మండలంలోని ముదిగొండలో ఆయిల్‌పామ్ తోటలపై జిల్లా ఉద్యానశాఖ అధికారి సంగీత లక్ష్మి అవగాహన కల్పించారు. రైతులు పండించిన పంటను తరలించడానికి మండలాల సమీపంలోనే కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని, పంట కోసిన వెంటనే కంపెనీ ద్వారా త్వరగా డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ సాంకేతిక అధికారి రాకేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు శాస్త్ర విజ్ఞానంలో రాణించాలి

మాట్లాడుతున్న ఎంఈవో సారయ్య

నర్సంపేట, మే 3: విద్యార్థులు శాస్త్ర విజ్ఞానంలో రాణించాలని ఎంఈవో కొర్ర సారయ్య సూచించారు. జన విజ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని మాతృభూమి చారిటబుల్ ట్రస్టు భవనంలో శనివారం ఉచిత సైన్స్ సమ్మర్ క్యాంపును ప్రారంభించారు. శాస్త్ర విజ్ఞానంలో విద్యార్థులను తీర్చిదిద్ది, భావిభారత శాస్త్రవేత్తలుగా తయారు చేసేందుకు జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అభినందనీయమని ఎంఈవో అన్నారు. వేసవిలో సెలవుల్లో విద్యార్థులు సమ్మర్ క్యాంపును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాతృభూమి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ మోహన్‌రావు, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు మోతె ఇంద్రసేనారెడ్డి, జనరల్ సెక్రటరీ సుధాకర్, గౌరవాధ్యక్షుడు పెండెం భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చెట్టును ఢీకొని నుజ్జునుజ్జయిన వాహనం

రాయపర్తి, మే 3: మండలకేంద్రం శివారులోని వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం.. మైలారానికి చెందిన ఐరెడ్డి గోపాల్‌రెడ్డి బొలెరో వాహనంలో నర్సంపేట మండలంలోని కిట్స్ కళాశాల నుంచి తన కుమార్తెను ఇంటికి తీసుకొస్తున్నాడు. ఈ క్రమంలో వాహనం మండలకేంద్రంలోని మన్నా చర్చి వద్దకు చేరుకోగానే ముందు, వెనకాల ఉన్న రెండు టైర్లు పంచర్ కావడంతో వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. వాహనం ధ్వంసం కాగా, బెలూన్లు ఓపెన్ కావడంతో గోపాల్‌రెడ్డితోపాటు ఆయన కుమార్తె గాయాలతో బయటపడ్డారు. వారిని అంబులెన్స్‌లో దవాఖానకు తరలించారు.

వేసవి శిక్షణ శిబిరాలను పకడ్బందీగా నిర్వహించాలి

గిర్మాజీపేట, మే 3: వేసవి సెలవుల నేపథ్యంలో ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులకు వివిధ అంశాలపై సోమవారం నుంచి ఈ నెల 19 వరకు 15 రోజులపాటు వివిధ అంశాలపై వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు డీఈవో మామిడి జ్ఞానేశ్వర్ తెలిపారు. జిల్లాలోని 50 పాఠశాలలను ఎంపిక చేసినందున వాటిని పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లిష్, క్రీడలు, చిత్రలేఖనం, పెయింటింగ్, వ్యాయామ విద్య, యోగా, కంప్యూటర్ విద్య, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. విద్యార్థులు హాజరయ్యేలా హెచ్ఎంలు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం నిధులు కూడా విడుదల చేసిందని డీఈవో సూచించారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

కోటలో ఏర్పాట్ల పరిశీలన

ఖిలావరంగల్, మే 3: ఓరుగల్లు కోటను 72వ మిస్‌వరల్డ్ పోటీల్లో పాల్గొనున్న అందాల భామలు సందర్శించనున్నారు. ఈ నెల 14న కాకతీయ హెరిటేజ్ యాత్రను ఖిలావరంగల్‌లోని కీర్తితోరణాలు, రామప్ప ఆలయాల దర్శనం చేసుకునేందుకు వీలుగా జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లను ప్రారంభించింది. ఈ మేరకు శనివారం ఉదయం వరంగల్ ఏసీపీ నందిరాం ఆధ్వర్యంలో కాన్వాయ్ ట్రయల్‌ను నిర్వహించి భద్రతపై సమీక్షించారు. శనివారం రాత్రి కలెక్టర్ సత్యశారద జిల్లా అధికారులతో కలిసి కోటను సందర్శించారు. కార్యక్రమంలో టీజీటీడీఎస్ అధికారి నాథన్, డీటీవో శివాజీ, ఖిలావరంగల్ తహసీల్దార్ బండి నాగేశ్వర్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, కేంద్ర పురావస్తు శాఖ ఖిలావరంగల్ కోఆర్డినేటర్ కొత్తపెల్లి శ్రీకాంత్, సౌండ్ అండ్ లైట్స్ షో కోట మేనేజర్ అజయ్, గైడ్ రవియాదవ్ పాల్గొన్నారు.

జాతీయ జెండాకు అవమానం

చినిగినా పట్టించుకోని అధికారులు

భద్రకాళీ బండ్‌పై ఎగురుతున్న చిరిగిన జాతీయ జెండా

వరంగల్, మే 3: దేశ గౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే జాతీయ జెండాకు అవమానం జరిగింది. చారిత్రక భద్రకాళీ బండ్‌పై చిరిగిన జాతీయ జెండా రెపరెపలాడుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. వరంగల్ నగరం నడిబొడ్డున ఉన్న భద్రకాళీ బండ్‌పై బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 75 అడుగుల జాతీయ జెండా నిర్వహణపై అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. రెండు రోజులుగా బండ్‌పై చిరిగిన జాతీయ జెండా ఎగురుతున్నా అధికారులు పట్టించుకోక పోవడంపై నగరవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశమంతా జాతీయ భావం పొంగిపొర్లుతున్న తరుణంలో చారిత్రక నగరంలో జాతీయ జెండాకు అవమానం జరగడంపై మండిపడుతున్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

వర్ధన్నపేట, మే 3: విధి నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ టెక్నికల్ డీఈ ఆనందనం, ఆపరేషన్ డీఈ భిక్షపతి సూచించారు. భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం రాయపర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల విద్యుత్ శాఖ అధికారులు సిబ్బందితో కలిసి వాల్ పోస్టర్లు ఆవ